

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 257 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 27-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## మూసీ రివర్ బెడ్ నిర్వాసితులకు 'డబుల్' ఇళ్లు!

- నెక్లెస్ రోడ్డులో మూసీ ప్రాజెక్టు నమూనా - నిర్వాసితులే ఎంచుకోవాలి
- మూసీ మొదటి దశ ప్రాజెక్టుపై సమీక్షలో సీఎం రేవంత్



**హైదరాబాద్, జూన్ 26 (వన్‌నేషన్):** మూసీ రివర్ బెడ్‌లో ఉన్నవారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికా రులను ఆదేశించారు. మూసీ మొదటి దశ ప్రాజెక్టుపై శుక్రవారం ఎంసీహెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివసరెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయషరంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవల్‌పమెంట్ ఎండీ నర్సింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, పురపాలకశాఖ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. భూ్యసకరణ కోసం ఆసక్తి ఉన్న వాళ్లకు టీడీఆర్ ఇవ్వాలని, లేకపోతే నష్ట పరిహారం చెల్లించాలని సూచించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తీసుకుంటున్న డిఫెన్స్ భూముల్లో ఉన్న నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వమే తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రజల సందర్శన కోసం మూసీ ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను నక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేయాలని, మూసీ ప్రాజెక్టులో చేపట్టబోయే పనులు సెంటర్లో ప్రతిబింబించాలని, ప్రాజెక్టుపైన ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని సీఎం సూచించారు.




## 70 డాలర్లకు బ్యారల్ ధర

**న్యూఢిల్లీ, జూన్ 26 (వన్‌నేషన్):** పెరుగట విరుగుట కొరకే అనే సామెత ముడి చమురు ధర విషయంలో మరోసారి రుజువవుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడితో చుక్కలంటిన ముడి చమురు ధర ప్రస్తుతం నేలచూపులు చూస్తోంది. శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్లో బ్యారల్ బ్రెంట్ రకం ముడి చమురు ధర 70 డాలర్లకు దిగి వచ్చింది. ఒక దశలో ఇది 69 డాలర్లకు చేరి ఇంట్రాడే కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఇది ఏడాది ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనపుడు ఉన్న ధర కంటే తక్కువ. తీవ్ర బేరసారాల తర్వాత ఎట్టకేలకు అమెరికా-ఇరాన్ మధ్య 60 రోజుల శాంతి ఒప్పందం కుదిరింది. దీంతో ఇరాన్ కూడా తన వద్ద భారీగా పేరుకుపోయిన చమురును ఎగుమతి చేసేందుకు సిద్ధమవుతోంది. ఇరాన్ పెట్రోలియం శాఖ మంత్రి ఇందుకోసం ఇటీవలే మన దేశానికి వచ్చి వెళ్లారు. పశ్చిమాసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే బ్యారల్‌కు 3 నుంచి 4 డాలర్ల డిస్కౌంట్‌తో భారత్‌కు చమురు సరఫరా చేసేందుకు సిద్ధమని ఈ పర్యటనలో ఆయన భారత్‌కు ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం.

శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా

## "ప్రైడ్ ఆఫ్ తెలంగాణ" పురస్కార మహోత్సవం




**హైదరాబాద్, జూన్ 26 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో "పుష్కర తెలంగాణ పురస్కార మహోత్సవం -- ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్" కార్యక్రమం శుక్రవారం (26-06-2026) హైదరా బాద్ నాంపల్లిలోని ఎన్‌టీఆర్ ఆడిటోరియం, ఎస్పీఆర్ తెలుగు విశ్వవిద్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ వ్యవస్థాపకులు జి. కృష్ణ అధ్యక్షత వహించగా, కళలను ప్రేమించి ప్రోత్సహించే హెచ్ఎండీఏ అసిస్టెంట్ డైరెక్టర్ (ఆర్ట్ & కల్చరల్) దొనిపూడి చక్రపాణి సౌజన్యంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడింది. భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ మహోత్సవం విశేష ఆదరణ పొందింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జట్టి కుసుమ కుమార్ (ఏఐసీసీ కార్యదర్శి, కేజీఎఫ్ కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు), తాంద్ర విరోధరావు (బీజేపీ సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త), కొల్లి మాధవి (తెలంగాణ బీజేపీ ఉపాధ్యక్షులు), మందలపు సాయిబాబు చౌదరి (రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. అలాగే జీవన సాఫల్య పురస్కార గ్రహీత వై.జె. వెంకటరావు, డాక్టర్ పి.ఎస్. రావు, మన్నె నాగమల్లేశ్వర్, జి.కె.సి.హెచ్. విద్యాసాగర్, డాక్టర్ జానకి వెల్లంచి తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమాజ సేవ, విద్య, వైద్యం, కళలు, సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు "ప్రైడ్ ఆఫ్ తెలంగాణ" పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**రంగారెడ్డి జిల్లా, జూన్ 26 (వన్‌నేషన్):** శుక్రవారం గచ్చిబౌలిలోని శిల్పకళా వేదికలో ఈగల్ (EAGLE) ఫోర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, వందేమాతరం మరియు రాష్ట్ర గీతాలను ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణలో మాదకద్రవ్యాలకు ఏమాత్రం స్థానం లేకుండా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఈగల్ (EAGLE) ఫోర్స్ మరియు తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీఎన్‌ఏబీ) డైరెక్టర్ శ్రీ సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కోసం కఠిన చర్యలతో పాటు విస్తృత ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, విక్రయం, వినియోగం విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని, Say No to Drugs సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనలో ప్రభుత్వం ఒక్కటే కాకుండా ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని అన్నారు. గ్రామాల నుంచి నగరాల వరకు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక యంత్రాంగంతో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు.

ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక వాలంటీర్లుగా మారాలని, ఎక్కడైనా మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు కలిసి యువతలో అవగాహన




పెంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేస్తున్న ఈగల్ ఫోర్స్, పోలీసు శాఖ, మహిళా-శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ తో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల సేవలను అభినందిస్తూ, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సినీ నటుడు రామ్ పోతినేని, సినీ నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని, చదువులో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని కోరారు. "నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ఉప ముఖ్యమంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ సి.వి. ఆనంద్, ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ శ్రీ సందీప్ శాండిల్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, విద్యార్థులు మరియు పలువురు పాల్గొన్నారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?

బాధ్యతయుతమైన జర్నలిజంలో

రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

### కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారెంటీలను ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

# వంచనపై బొబ్బా నవత రెడ్డి తీవ్ర ధ్వజం

**- రూ.300 చౌకబారు చీరలతో ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారు - ఆరు గ్యారెంటీల అమలు సున్నా.. కోటి మందిని కోటీశ్వరుల వాగ్దానం పెద్ద సున్నా.. - చందానగర్‌లో సీఎంసీ మహిళా భవనం స్థలం కబ్జాపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి. - నెల రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లు, అత్తకి 4000 పెన్షన్, కోడలికి 2500 మహాలక్ష్మి స్కీం, తులం బంగారం, విద్యార్థులకు స్కూటీ లు, పెన్షన్లు ఇవ్వలని మహిళా అల్టిమేటం**

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 26 (వన్ నేషన్):** ఎన్నికల వేళ మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ,6 గ్యారెంటీలని అడ్డగోలు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత మూడు సంవత్సరాలుగా మహిళా లోకాన్ని ఘోరంగా వంచించిందని ,మాజీ కార్పొరేటర్ బొబ్బానవత రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**300 రూ చీరల పంపిణీతో మహిళలకు అవమానం:**

మహిళా సాధికారత అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పాలకులు, అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత నేడు ఆడబిడ్డలకు పంపిణీ చేస్తున్న చీరల విలువ కేవలం రూ. 300 మాత్రమేనని బొబ్బానవత ఆరోపించారు. ఈ అరకొర సాయాన్ని కూడా తమ సొంత ప్రచార ఆర్భాటాలకు వాడుకుంటూ, లబ్ధిదారులైన మహిళలను బలవంతంగా ఐరిస్ పరీక్షలు చేస్తూ భుజం మీద చీర వేసి మహిళలను బలవంతంగా ఫొటోలు దిగాలంటూ వేధించడం మహిళల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని ఆమె మండిపడ్డారు.

**ఆరు గ్యారెంటీల అమలులో ఘోర వైఫల్యం**

ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా తుంగలో తొక్కిందని బొబ్బానవత విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఇంట్లో అత్తకు రూ. 4,000, కోడలికి రూ. 2,500 ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, వృద్ధులకు పెంచిన పెన్షన్ల ఊసే లేదని, హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసి కేవలం 300 రూ చీర బలవంతంగా భుజం మీద వేసి ఫోటో తీయడంతో మహిళలు కోటీశ్వరుల అవుతారా?అని ఆమె దుయ్యబట్టారు.

**చందానగర్ మహిళా భవనం స్థలం కబ్జా విషయం లో ప్రజాప్రతినిధుల హస్తం లేదా?**

చందానగర్ డివిజన్ కైలాష్ నగర్ కాలనీ లో గత ప్రభుత్వం మహిళల సంక్షేమం,అభివృద్ధి వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా కేటాయించిన 4,000 గజాల విలువైన CMC ప్రభుత్వ భూమిని నేడు విద్యుత్ శాఖ (కరెంట్ డిపార్ట్‌మెంట్) అక్రమంగా ఆక్రమించుకుందని బొబ్బానవత ఆరోపించారు. మహిళలకు దక్కాల్సిన ఆస్తిని కరెంట్ శాఖ కబ్జా చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఎందుకు వారికి వంతపాడుతున్నారు అని,మహిళలకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు అని, మహిళ భవనాలు నిర్మిస్తాను అని ఎన్నికల ముందు మీరు ఇచ్చిన కోటి రూపాయల చెక్కు ఏమైందని?మహిళ సంఘాలను మోసం చేసిన విషయం నిజంశీ కదా అని నవత రెడ్డి ప్రశ్నించారు. మహిళలకు దక్కాల్సిన మహిళ భవనం భూమి తిరిగి మహిళలకు ఇవ్వకుంటే మహిళలతో కలిసి న్యాయ పోరాటం చేస్తాం అని,రాబోయే రోజుల్లో మహిళలు బుద్ధి చెబుతారు అని హెచ్చరిక..మహిళలకు జరిగిన మోసంని శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళలందరు ముక్త కంఠం తో కండించి,రాబోయే ఎన్నికల్లో మహిళలందరు కలిసి బుద్ధి చెబుతారు. డ్వాక్రా మహిళలతో పాటూ అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలి ప్రభుత్వానికి బొబ్బానవత హెచ్చరిక అల్టిమేటం. రాబోయే నెల రోజుల్లోగా డ్వాక్రా మహిళలతో పాటు అర్హులైన నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయాలని, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే కేటాయించాలని, పెళ్లి కానుకగా తులం బంగారం, మహాలక్ష్మి పెన్షన్లు మరియు విద్యార్థులకు స్కూటీలు, ఇతర 6 గరంటీల హామీలన్నింటినీ యుద్ధప్రాతి పదికన అమలు చేయాలని బొబ్బానవత డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఈ నెల రోజుల గడువులోగా స్పందించని పక్షంలో, నియోజకవర్గ వ్యాప్తంగా మహిళా శ్రేణులను ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ప్రజాప్రతినిధులపై పెద్దఎత్తున ప్రత్యక్ష ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆమె హెచ్చరించారు.

# మొహర్రం పీర్ల ఊరేగింపులో పాల్గొన్న జగ్గారెడ్డి, నిర్మల



**సంగారెడ్డి, జూన్ 26 (వన్ నేషన్):** మొహర్రం సందర్భంగా ప్రజలకు షర్బత్ పంపిణీ చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, షఫీ హఫీజ్ సంగారెడ్డి లో మొహర్రం ఘనంగా జరిగింది. మొహర్రం సందర్భంగా జగ్గారెడ్డి పాత బస్టాండ్ సమీ పంలో దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. అనంతరం పీర్ల ఊరేగింపు లో పాల్గొన్నారు.పీర్ల ఊరేగింపు చూసేందుకు వందల సంఖ్య లో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి ప్రజలకు షర్బత్ పంపిణీ చేశారు.




ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మొహర్రం పండుగ మత సామరస్యానికి ప్రతీక అని కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు మొహర్రం వేడుకల్లో హాజరయ్యారన్నారు. ప్రతీ సంవత్సరం మాదిరిగా నే ఈ సారి మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, నాయకులు. కూన సంతోష్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, మైనార్టీ నాయకులు తాహెర్, కుతుబుద్దీన్, నదీం, కౌసర్, ఇమ్రాన్, ఆమెర్ జాన్, హకీమ్, ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ అధికారుల నిర్లక్షనికి బలైతున్న స్థానిక ప్రజలు

## సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 26(వన్ నేషన్):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ డివిజన్ ఇంద్రన్న కాలనీలో గత వారం రోజులుగా డ్రైనేజ్ పొంగి ప్రవహిస్తున్న ఎన్ని సార్లు మున్సిపల్ అధికారులకు, సిబ్బందికీ పిర్యాదు చేసిన కనీసం అటు వైపు చూడడం లేదు సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసిన డ్రైనేజ్ మ్యానువాలు పొంగుతున్నాయి అని అన్నారు. ముఖ్యంగా ప్రగతి నగర్ డివిజన్ ఇంద్రన్న కాలనీలో గత వారం రోజులుగా మ్యానువాల్ పొంగి పోరులుతున్న మున్సిపల్ అధికారులు గాని, సిబ్బంది గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. ముఖ్యంగా నిజాంపేట్ సర్కిల్లో శానిటేషన్ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు సమన్వయం లేకపోవడం అలాగే మున్సిపల్ అధికారులకు వాటర్ బోర్డు అధికారులకు సమన్వయం లేకపోవడం చాలా బాధకారం కనుక వెంటనే పై సమస్యను పరిష్కరించాలని అని వారు హేచ్చరించారు.

# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఎల్లప్పుడూ బీజేపీ ఉంటుంది

## శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 26 (వన్ నేషన్):** శుక్రవారం మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో శ్రీ సాయి మేస్త్రి సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కార్మికులకు అండగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి మేస్త్రి సంఘం ఏర్పాటు చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు, నియోజకవవర్గంలో అందరిని కలిసి అందరూ ఒక్కటి గా ఉండాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వ ఈ శ్రమ్ కార్డులు పొందడం ద్వారా 2 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన సంవత్సరానికి 436 కడితే మరణించిన తదనంతరం కుటుంబం లోని నామినీకి 2 లక్షల రూపాయలు అందుతాయన్నారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ద్వారా సంవత్సరానికి 20 రూపాయలు కడితే ప్రమాదవశాత్తూ చనిపోయిన, శాశ్వత అంగవైలక్యం వచ్చిన బీమా డబ్బులు వస్తాయని తెలియజేస్తూ ఇలా అన్ని పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు, మీకు ఎల్లపుడు అందుబాటులో ఉంటామని ఏ కష్టం వచ్చిన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటేస్టేడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, సంఘం అధ్యక్షులు విశ్వేశ్వర్ రావు, పూర్ణ, దీపాల కొండయ్య, రోశయ్య, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు, సామ్యులు మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ప్రపంచ రికార్డు ప్రదర్శన




**హైదరాబాద్ /జూన్ 26 /వన్ నేషన్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా, జివిఆర్ కరాటే అకా డమీ ఆధ్వర్యంలో 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నే షనల్' పర్యవేక్షణలో ఒక ప్రత్యేక కరాటే విన్యాసం నిర్వహించ బడింది.అకాడమీ వ్యవస్థాప కులు డాక్టర్ జి.ఎ స్. గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమం లో తన కరాటే నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆరుగురు విద్యార్థుల తలలపై అమర్చిన 26 ఆపిల్స్‌ను, ఆయన కేవ లం 36 సెకన్ల వ్యవధిలో హ్యాం డ్ చాప్స్ (hand chops) పద్ధతిలో విచ్ఛిన్నం చేసి కొత్త రికార్డును నమోదు చేశారు. ఈ సాహసోపేతమైన ప్రయత్నం లో భార్గవ సాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి మరియు చిన్మయి ప్రియ అనే విద్యార్థులు పాల్గొని సహకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషన ల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేట ర్ బింగి నరేందర్ గౌడ్ మాట్లా డుతూ, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజానికి చైతన్యం కలిగించేలా ఈ విన్యాసాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొ న్నారు. అత్యంత క్రమశిక్షణ, ఏకాగ్రత మరియు భద్రతా ప్రమాణాలను పాటించిన డాక్టర్ గోపాల్ రెడ్డిని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రమణ్ గౌడ్, కాచిగూడ మాజీ కార్పొ రేటర్ ఉమా రమేష్ యాదవ్, డాక్టర్ ఎ. కృష్ణా రెడ్డి, కోట్ల నిరంజన్ రెడ్డిలతో పాటు జివిఆర్ కరాటే అకాడమీ బ్లాక్ బెల్ట్ సభ్యులు, పలువు రు ప్రముఖులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ ప్రదర్శన ద్వా రా యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండి, క్రీడలు మరియు ఆరో గ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవా లని అకాడమీ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# శ్రీ హేమదుర్గాభవన్లో అవగాహన కార్యక్రమం

**కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 26 (వన్ నేషన్):** సర్ కార్యక్రమం నిర్వహణపై పై పార్టీ నాయకులు బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మహిళా బ్లాక్ అధ్యక్షురాలు డివిజన్ మహిళా అధ్యక్షురాలతో శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమదుర్గాభవన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై పార్టీ నాయకులకు సలహాలు సూచనలు అందజేశారు. ఓటర్ల జాబితా సవరణలో నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని నమోదు విషయంలో నాయకులు ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ మీ డివిజన్ల లో ప్రతి వ్యక్తి ఓటు నమోదయ్యేలా చూడాలని సూచించారు.



# సర్దార్ పటేల్ నగర్ నుండి నిజాంపేట్ మెయిన్ రోడ్ వరకు డ్రగ్స్ అవగాహన ర్యాలీ

**కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 26 (వన్ నేషన్):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం -- 2026 సందర్భంగా కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ నగర్ నుండి నిజాంపేట్ మెయిన్ రోడ్ వరకు డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇనుమాటిక్స్ AI కోచింగ్ సెంటర్ వారి సహకారంతో నిర్వహించగా, సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీలో "మత్తు వద్దు... మంచి భవిష్యత్తు ముద్దు!", "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి, మత్తు రహిత భవిష్యత్తును ఎంచుకోండి" అనే సందేశాలతో ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ SHO, & DI, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణకి అభినందనలు

## ఆంధ్ర మేధావులు ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాటికొండ నరసింహారావు

**హైదరాబాద్, జూన్ 26 (వన్‌నేషన్):** భాష్యం రామకృష్ణ రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా గుంటూరు ఇచ్చేసిన సందర్భంగా ఆంధ్ర మేధావులు ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాటికొండ నరసింహారావు దుశ్శాలువాతో చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ నిజాయితీగా నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించడంలో సుదీర్ఘంగా కృషి పట్టుదలతో నిగర్వి‌గా కొనసాగితే తప్పకుండా గౌరవ స్థానం దక్కుతుంది అని అందుకు నిదర్శనం భాష్యం రామకృష్ణ అని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై అవగాహనతో ప్రజల మన్ననలను భాష్యం రామకృష్ణ పొందగలరని తాటికొండ నరసింహారావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



# బోడుప్పల్‌లో ఘనంగా బి.ఆర్.ఎస్. పార్టీ బి.ఎల్.ఏ సమావేశం

**బోడుప్పల్ /జూన్ 26/ వన్ నేషన్:** బోడుప్పల్ బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో పార్టీకి చెందిన బి.ఎల్.ఏ (BLA)ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రాబోయే 30 రోజుల పాటు ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఈ సమయంలో పార్టీ కార్యకర్తలు తమకు కేటాయించిన బూత్‌లలో అందుబాటులో ఉండాలని సూచించారు. బి.ఎల్.ఓ (BLO)లకు పూర్తి సహకారం అందిస్తూ, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చూడటమే లక్ష్యంగా పెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా చూడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మీసాల కృష్ణ, కొత్త రవి, రాంచేందర్ రెడ్డి, చక్రపాణి గౌడ్, శ్రీధర్ గౌడ్, కాటం రాజి రెడ్డి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# శంబాల వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల

**యాదాద్రిజిల్లా:రామన్నపేట జూన్ 26 (వన్ నేషన్):** రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంబాల వెంకటేష్ జన్మదినం నకిరేకల్ లోని వారి క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శంబాల వెంకటేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలిపారు.



# సుదీర్ఘ జీవితానికి సురక్షితమైన ఆర్థిక ప్రణాళిక తప్పనిసరి

**- యాక్సిస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ పార్టనర్‌షిప్ ఛానల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అనురాగ్ గుప్తా**

AXIS MAX LIFE INSURANCE



**వైజాగ్, జూన్ 26 (వన్ నేషన్):** సుదీర్ఘ జీవితానికి సురక్షితమైన ఆర్థిక ప్రణాళిక తప్పనిసరని యాక్సిస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ పార్టనర్‌షిప్ ఛానల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అనురాగ్ గుప్తా తెలిపారు. ఆధునిక వైద్యం పుణ్యమా అని భారతీయుల ఆయుర్దాయం గణనీయంగా పెరుగుతోందన్నారు. కానీ, పెరిగిన జీవిత కాలానికి తగ్గట్టుగా వృద్ధాప్యంలో మన దగ్గర సరిపడా డబ్బులు ఉంటున్నాయా? అంటే సగటు భారతీయుడి జవాబు శూన్యమేనన్నారు. ఒకప్పుడు పెద్దలకు అండగా నిలిచిన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, పిల్లలపై ఆధారపడే రోజులు వేగంగా కనుమరుగవుతున్నాయని పేర్కొన్నారు. ఫలితంగా మనం దాచుకున్న పొదుపు మొత్తం కంటే మన జీవితకాలం ఎక్కువగా ఉంటే ఎదురయ్యే అతిపెద్ద ఆర్థిక ముప్పును మనం ఇప్పుడు ఎదుర్కొంటున్నామని తెలిపారు. దీనినే ఆర్థిక పరిభాషలో 'దీర్ఘాయువు వైరుధ్యం' అంటారన్నారు. ఈ సంక్షోభాన్ని ఎలా అధిగమించాలి? మన శేషజీవితాన్ని ఆర్థిక స్వాతంత్ర్యంతో, ప్రశాంతంగా గడపాలంటే ఎలాంటి రిటైర్మెంట్ ప్రణాళికలు చేసుకోవాలో తెలుసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో వైద్యరంగంలో పురోగతి, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్యంపై పెరిగిన అవగాహన సగటు జీవిత కాలాన్ని క్రమంగా పెంచుతూ వస్తున్నాయన్నారు. ఇది నిస్సందేహంగా ఆధునిక వైద్యశాస్త్రం, ప్రభుత్వ విధానాల విజయం అన్నారు. భారతీయులు ఇప్పుడు సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. మన సామూహిక ఆర్థిక ప్రణాళిక మాత్రం మన జీవిత కాలానికి అనుగుణంగా మారడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

పిల్లలే తమ వృద్ధాప్యానికి కొండంత అండ అనే సామాజిక బాధ్యత ఇప్పుడు తగ్గుతుందనారు. ఇది వృద్ధాప్యంలో ఉన్న జనాభాను ఆర్థికంగా, మానసికంగా తీవ్రమైన అభద్రతా భావంలోకి నెడుతుందన్నారు. ఈ మార్పును తట్టుకొని నిలబడాలంటే, మనం కేవలం స్వల్పకాలిక సంపదను కూడబెట్టడం అనే ఆలోచన నుంచి జీవితాంతం లభించే, హామీతో కూడిన దీర్ఘకాలిక ఆర్థిక భద్రత వైపు మన దృష్టిని అత్యవసరంగా మళ్లించాల్సి ఉందన్నారు. ఈ సవాలు తీవ్రతను కాంటార్ భాగస్వామ్యంతో నిర్వహించిన యాక్సిస్ మాక్స్ లైఫ్ ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ 5వ ఎడిషన్ స్పష్టంగా చూపిస్తోందన్నారు. ఈ అధ్యయనం ఒక ఆందోళన కరమైన నిజాన్ని వెల్లడించిందన్నారు. భారతదేశంలో జాతీయ రిటైర్మెంట్ సంసిద్ధత స్కోరు 100 కి కేవలం 48 మాత్రమే ఉందన్నారు. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే స్వల్ప మెరుగుదలే అయిమా, మనం ఎంతటి తీవ్రమైన అసంసిద్ధతలో ఉన్నామో తెలియజేస్తోందన్నారు. ఈ సగటు స్కోరు వెనుక, ఆర్థికంగా అనిశ్చితమైన భవిష్యత్తును చూసి ఆందోళన చెందుతున్న పట్టణ భారతీయుల లోతైన భయాలు దాగి ఉన్నాయన్నారు.

పిల్లలు చదువుల కోసమో, ఉద్యోగాల కోసమో ఇళ్లు వదిలి వెళ్లిపోవడంతో రిటైర్మెంట్ తర్వాత ఒంటరిగా మిగిలిపోయిన తల్లిదండ్రులను ఎమ్టీ నెస్టర్ అంటారన్నారు. ఈ సర్వే ఈ వర్గంలో ఒక ఆశ్చర్యకరమైన వైరుధ్యాన్ని వెల్లడించిందన్నారు. ఈ గ్రూప్‌లో ఏకంగా 86 శాతం మందికి తమ ప్రస్తుత జీవనశైలిని కొనసాగించడానికి ఎంత పొదుపు మొత్తం అవసరమో కచ్చితంగా తెలుసన్నారు. అవగాహన ఉన్నప్పటికి కేవలం 33 శాతం మంది మాత్రమే తమ పొదుపు మొత్తం ఉద్యోగ విరమణ తర్వాత ఒక దశాబ్దంపైగా వస్తుందని నమ్ముతున్నారన్నారు. ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్నది 'శాండ్‌విచ్ జనరేషన్' అన్నారు. వీరు ఇటు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకుంటూ, అటు తమ పిల్లల చదువులు, పెంపకం కోసం ఖర్చు చేస్తూ... రెండు వైపులా ఆర్థిక ఇరుకున పడి నలిగిపోతున్న మధ్య వయస్కులు అన్నారు. వీరు రెండు వైపుల బాధ్యతల భారాన్ని మోస్తున్నారన్నారు. వీరు తమ కుటుంబ అవసరాలను తీర్చడం కోసం తమ భవిష్యత్తును త్యాగం చేస్తున్నారన్నారు. ఈ సర్వే ప్రకారం, ఈ వర్గంలో కేవలం 38 శాతం మంది మాత్రమే తమ రిటైర్మెంట్ ఫండ్ 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నిలుస్తుందని భావిస్తున్నారన్నారు. ఈ మానసిక ఆందోళన వారి తప్పుడు ఆర్థిక ప్రవర్తనతో ముడిపడి ఉందన్నారు.

ఈ సర్వే వెల్లడించిన అన్నిటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే, ప్రజల్లో విస్తృతంగా ఉన్న ఒక మానసిక అపోహ కోటి రిటైర్మెంట్ భ్రమ అన్నారు. పట్టణాలలో ఏకంగా 77 శాతం మంది, ప్రశాంతమైన శేషజీవితం గడపడానికి కోటి లేదా అంతకంటే తక్కువ పొదుపు మొత్తం పూర్తిగా సరిపోతుందని నమ్ముతున్నార న్నారు. కోటి అనే మైలురాయి సంఖ్య మానసికంగా ఎంతో ఊరటనిచ్చినప్పటికీ, ఇది ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల) చూపే ఘోరమైన ప్రభావాన్ని చాలా తక్కువగా అంచనా వేస్తోందన్నారు. ఇరవై లేదా ముప్పై ఏళ్ల సుదీర్ఘ రిటైర్మెంట్ కాలంలో, సాధారణ జీవనశైలి ద్రవ్యోల్బణం, అంతకంటే ముఖ్యంగా సాధారణంగా రెండంకెల స్థాయిలో ఉండే వైద్య రంగ ద్రవ్యోల్బణం (మెడికల్ ఇన్‌ఫ్లేషన్) స్థిరంగా ఉన్న కోటి కొనుగోలు శక్తిని చాలా వేగంగా హరించివేస్తాయన్నారు. ఈ రోజు ఒక పెద్ద నిధిలా అనిపించే ఈ మొత్తం, మరో రెండు దశాబ్దాల తర్వాత కేవలం ఒక మోస్తరు అత్యవసర నిధి (ఎమర్జెన్సీ ఫండ్) లాగా మాత్రమే మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. 61 శాతం మంది సంప్రదాయ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారన్నారు. ఈ సాధనాలు మానసిక భద్రతను, పెట్టుబడికి రక్షణను ఇచ్చినప్పటికీ.. పన్నులు మినహాయించిన తర్వాత ద్రవ్యోల్బణాన్ని అధిగమించే సామర్థ్యం వీటికి ఎంతమాత్రం లేదన్నారు. కాకపోతే ఒక సానుకూలమైన విషయం ఏంటంటే, ప్రజల ఆర్థిక ప్రవర్తనలో ఒక మంచి మార్పు మొదలైందన్నారు. ఈక్విటీ ఆధారిత వృద్ధిని అందుకోవడం కోసం ఇప్పుడు పట్టణాలలో 44 శాతం మంది మ్యూచువల్ ఫండ్స్, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ లలో పెట్టుబడి పెడుతున్నారన్నారు. పట్టణ భారతీయులలో 24 శాతం మంది తమ శేషజీవితం కోసం పైసా కూడా పొదుపు చేయలేదని అంగీకరిస్తున్నారన్నారు. పొదుపు చేయడం కోసం మీ 40లు లేదా 50ల వయసు వచ్చే వరకు వేచి చూడటం వల్ల మీ ముందున్న అవకాశాలు చాలా తగ్గిపోతాయన్నారు. అది మిమ్మల్ని ఒక ఇరుకున పడేస్తుందన్నారి. అప్పుడు మీరు ఎక్కువ రిస్క్ ఉన్న అసెట్స్‌లో దూకుడుగా పెట్టుబడి పెట్టాలి లేదా రిటైర్మెంట్ తర్వాత మీ జీవనశైలిని భారీగా తగ్గించుకోవాల్సి వస్తుందన్నారు. ముందుగానే పెట్టుబడులు ప్రారంభిం చడం వల్ల కాంపౌండింగ్ (చక్రవడ్డీ) గణిత శక్తి మీ భారాన్ని తగ్గిస్తుందన్నారు. ఏడాదికి 10 శాతం దీర్ఘకాలిక రాబడిని అంచనా వేసుకుంటే, ఒక వ్యక్తి కోటి రిటైర్మెంట్ నిధిని సాధించాలనుకుంటే, 25 ఏళ్ల వయస్సులో ప్రారంభించినట్లయితే నెలకు సుమారు రూ.5,000 పెట్టుబడి పెట్టాలన్నారు. 35 ఏళ్ల వయసులో ప్రారంభిం చినట్లయితే నెలకు సుమారు రూ.13,000 పెట్టుబడి పెట్టాలన్నారు. 45 ఏళ్ల వయసు వరకు వేచి చూస్తే నెలకు దాదాపు రూ.38,000 పెట్టుబడి పెట్టాలన్నారు. ఆలస్యం చేయడం వల్ల జరిగే నష్టం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రిటైర్మెంట్ ప్లానింగ్‌ను కేవలం ఒక దశాబ్దం (10 ఏళ్లు) ఆలస్యం చేసినా, అదే ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోవడానికి నెలకు చేయాల్సిన పొదుపు మొత్తం రెండింతల కంటే ఎక్కువవుతుందని తెలిపారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

### డిప్యూటీ కమిషనర్ శైలజ



**బోడుప్పల్ /జూన్ 26/వన్ నేషన్ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (Special Intensive Revision - SIR)లో భాగంగా, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల వార్డులో చేపట్టిన పనులను డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ఎ. శైలజ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ పర్యటనలో ఆమెతో పాటు ఎన్నికల ఇన్‌చార్జ్ శ్రీ మోహన్‌రావు ఉన్నారు. వార్డులోని పలు ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లను వారు తనిఖీ చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఏ విధంగా సాగుతుందో అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి ఓటు హక్కు కీలకమని పేర్కొన్నా రు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోద య్యేలా చూడాలని అధికారు లను ఆదేశించారు. సవరణ ప్రక్రియను అత్యంత పారద ర్శకంగా, ఎటువంటి లోపాల కు తావు లేకుండా సమర్ధవం తంగా నిర్వహించాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసు కునే వారికి, సవరణలు కోరు కునే వారికి ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా తగిన అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో ఎన్నికల విభాగం సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు (BLO\T) మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం మొదటి జనరల్ బాడీ మీటింగ్




**హైదరాబాద్, జూన్ 26 (వన్‌నేషన్):** తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం మొదటి జనరల్ బాడీ మీటింగ్ బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా రీజనల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఆర్ఆర్‌బిఈఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకులో చాలాకాలంగా పనిచేస్తున్నటువంటి తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికను తీసుకుంటూ వారందరి పేర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ బ్యాంకుల ఉద్యోగుల యొక్క పదోన్నతులను వారి యొక్క స్పాన్సర్ బ్యాంకు లో ఇంప్లిమెంట్ చేసే విధంగానే గ్రామీణ బ్యాంకులో కూడా పదోన్నతులు ఇంప్లిమెంట్ చేయాలని అన్నారు. 28 రాష్ట్రాల్లో ఉన్నటువంటి 28 గ్రామీణ బ్యాంకులను కలిపి ఒకే ఒక్క జాతీయ గ్రామీణ బ్యాంక్ ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాం. పి వేణు రావు అధ్యక్షులు గా, కాం ఆకుల బాపు ప్రధాన కార్యదర్శిగా, టి.సతీష్ కోశాధికారి గా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శ్రీ ప్రతాప రెడ్డి గారు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి నాయకులు అందరూ పాల్గొన్నారు, 700 వందల పైచిలుకు సభ్యులు పాల్గొని ఈ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేసారు.

# ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలి

**-బచ్చాగాళ్ళతో లేనిపోనివి మాట్లాడిపిస్తే ఖబర్దార్ - మచ్చలేని మధుయాష్కి గౌడ్ పై లేని పోని ఆరోపణ చేస్తే సహించేది లేదు : ఎల్బీ నగర్ సీనియర్ కాంగ్రెస్ నేత దేరంగుల కృష్ణ**



**ఎల్బీనగర్, జూన్ 26 (వన్‌నేషన్):** నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, ఎల్బీనగర్ ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్న మచ్చలేని మధుయాష్కి గౌడ్ పై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆయన అనుచరులతో మధుయాష్కి గౌడ్ పై లేని పోనీ ఆరోపణ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నానని ఎల్బీనగర్ సీనియర్ కాంగ్రెస్ నేత దేరంగుల కృష్ణ అన్నారు. చెరువు అభివృద్ధి విషయంలో పర్యటించిన మధుయాష్కి గౌడ్ పై దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తన అంచర్లతో లేనిపోని ఆరోపణలు చేయించడం సరికాదని అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక బారాస నాయకుడు గజ్జల మధుసూదన్ రెడ్డి లు కలిసి బైరాములగూడ చెరువుతోపాటు భూపేష్ గుప్తా నగర్ చేపల చెరువును కూడా కబ్జా చేశారని ఆరోపించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి చేసిన చెరువు కబ్జాల గురించి ఎల్బీనగర్ ప్రజలందరికీ తెలుసునని రానున్న రోజుల్లో సుధీర్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ప్రభుత్వ భూమి నే ప్రభుత్వానికి అమ్మిన గనులు వీరని ఆయన అన్నారు. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పై గజ్జల మధుసూదన్ రెడ్డి పై పూర్తి విచారణ చేపడితే వారి భూకబ్జాలు భాగోతాలు బయటికి వస్తాయని అన్నారు. ఒక్క చెరువును పరిశీలిస్తేనే ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వనికి పోతున్నారని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి భూకబ్జా బాగోతాలు అక్రమాలు అన్ని బయటికి తీస్తామని అన్నారు.మచ్చలేని మధుయాష్ గౌడ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇకనైనా ఆయన పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి బాగోతాలు ఒక్కొక్కటిగా అన్ని బయటకు తీస్తామని తెలిపారు.

# పార్కింగ్, కాలేజీ ఇన్ఫ్రాష్ట్రక్చర్ లేని అనంత లా కాలేజ్ పై చర్యలు తీసుకోవాలి: రాకేష్ యాదవ్




**హైదరాబాద్, జూన్ 26 (వన్ నేషన్):** పార్కింగ్ సౌకర్యం లేకుండా, కాలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ సెల్లార్లు లో ఏర్పాటుచేసిన అనంత లా కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేసిన ఎన్ ఐ సి ఐ రాష్ట్ర నాయకులు రాకేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని లా కాలేజీలలో ఎలాంటి పార్కింగ్ సౌకర్యం, ఇన్ఫ్రాష్ట్రక్చర్, అడ్మినిస్ట్రేటివ్ సరిగా లేని లా కాలేజీ లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూకట్పల్లి అనంత లా కాలేజీలో పార్కింగ్ సదుపాయం లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం కూడా సెల్లార్ లో ఏర్పాటు చేయడం అభ్యంతరం తెలిపారు. నివాస గృహాలకు ఏర్పాటు చేసుకున్న అపార్ట్మెంట్లో కాలేజీ ఏర్పాటు చేయడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అమరవీరుడు ఇమామ్ హుస్సేన్ స్మరిస్తూ రక్తార్పణ మాత్రము

**- చిన్న పెద్ద తేడా లేకుండా కత్తులు, బ్లేడ్లతో తలపై ఛాతిపై గాయాలు చేసుకుంటు రక్తాన్ని సమర్పించిన షియా ముస్లింలు - బీబీకాఆలం అషూర్ ఖానాలో మహిళలు కత్తులతో నెత్తి పైన గాయాలు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం - యా హుస్సేన్ యా అలీ నినాదాలతో మారుమోగాయి రక్తంతో తడిచిన పాతబస్తీ పురవీధులు - భక్తిశ్రద్ధలతో**



### బీబీకాఆలం శోకయాత్ర

**హైదరాబాద్, జూన్ 26 (వన్ నేషన్):** డబీర్ పుర బీబీకా అలావాలో షియా ముస్లింలు తమ పూర్వీకుల బలిదానాలను స్మరిస్తూ రక్తార్పణ మాత్రమును భక్తిశ్రద్ధలతో సమర్పించారు. శుక్రవారం ఉదయం నుండి బీబీకాఆలం అషూర్ ఖానాలో మాతమ్‌లో భాగంగా చిన్న పెద్ద తేడా లేకుండా కత్తులు, బ్లేడ్లతో తలపై ఛాతిపై గాయాలు చేసుకుంటు రక్తాన్ని సమర్పించారు. కర్బలాలో1386 సంవత్సరల అమరత్వాన్ని పురస్కరించుకుని అమరవీరుడు ఇమామ్ హుస్సేన్ త్యాగాని స్మరిస్తూ యా హుస్సేన్ యా అలీ నినాదాలతో మారుమోగాయి పాతబస్తీ పురవీధులన్ని రక్తంతో తడిచిపోయాయి. బీబీకాఆలం అషూర్ ఖానాలో మహిళలు కత్తులతో నెత్తి పైన గాయాలు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ విదేశాల నుంచి షియా ముస్లింలు నలుపు దుస్తుల్లో శోకయాత్రలోని మాతంలో పాల్గొని శ్రద్దలతో బీబీకాఆలంను సందర్శించుకుని దట్టిలను సమర్పించారు. మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ ఉల్ హసన్ ఎఫెండి దట్టిలను సమర్పించారు. ప్రతిష్టాత్మకమైన 10 రోజు ప్రధాన మొహర్రం ఊరేగింపు బీబీకాఆలం అషూర్ ఖానా నుండి మధ్యాహ్నం ఒకటి గంటలకు అలంధార్ కమర్ హుస్సేన్ రాజ్వి అలంను బయటికి తేస్తున్న సమయంలో వేలాది మంది షియా ముస్లింలు చా హుస్సేన్ యా అలీ అంటూ పెద్ద ఎత్తున తలపై చాతి పై గాయాలు చేసుకుంటూ బీబీకాఆలం అషూర్ ఖానా బయటకు రావడంతో ప్రధాన ఊరేగింపు ప్రారంభమైంది. డబీర్‌పురా ఫత్తర్‌కీ మఖన్, షేక్‌పీస్ కమాన్, యాఖుత్‌పుర్ దర్వాజా, ఏతేబార్ చౌక్, కోట్లఅలీ, జా చార్మినార్. గుల్జార్‌హౌస్, పంజేశా, మీరాలం మండి, పురానీహవేలీ. దారుషాఫా, కాలీకబర్, చాదర్‌ఘాట్‌లోని మజీద్ ఎఇలాహి వద్ద ముగిసింది. చార్మినార్ వద్ద ఇమామ్ హుస్సేన్ ఆలంకు సెహ్రా దట్టిని నగర్ పోలీస్ కమిషనర్ సివి.సజ్జనార్, ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ ఉల్ హసన్ ఎఫెండి, చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్ సమర్పంచారు. ఎమ్మెల్యే మీరాజ్ జఫర్ హుస్సేన్, జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్‌ల్ కమిషనర్ కే.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రధాన ఊరేగింపు రహదారిలో అడుగున అన్నదానాలు బాదం మిల్క్, కూల్ డ్రింక్స్, మంచినీటి, టీలను అందజేశారు. ముఖ్యంగా హిందువులు ఊరేగింపులో ప్రత్యేక స్వాగత వేదికలను ఏర్పాటు చేసి దట్టిలను సమర్పించారు, మీరాలం మండి వద్ద గాజుల అంజయ్య స్వాగత వేదికను ఏర్పాటు చేశారు. కోట్లఅలీజా అలీ మస్కతి స్వాగత వేదికను ఏర్పాటు చేశారు. మతసామరస్యానికి నిదర్శనంగా హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.17వ శతాబ్దంలో ఆరువ కుతుబ్‌షా పాలకుడు మహమ్మద్ కుతుబ్ షానాలుగు శతాబ్దాల క్రితం ప్రారంభించిన ప్రతిష్టాత్మకమైన 10 రోజు ప్రధాన మొహర్రం ఊరేగింపు బీబీకాఆలం చిన్నారెడ్డి హయాంలో కర్భ్యాలో కూడా ఈ ఊరేగింపును కొనసాగించారు. దారుషాఫా వద్ద మాజీ సెట్విన్ ఛైర్మన్ ఇనాయత్ అలీ బాఖ్రి ఏర్పాటు చేసిన వేదికపై బీబీకా ఆలం కు బీఆర్ఎస్ నేత హరీష్ రావు స్వాగతం పలికి పూలు దట్టీలు సమర్పించారు.

### ఊరేగింపుకు భారీ పోలీస్ బందోబస్తు : నగర్ పోలీస్ కమిషనర్ సివి.సజ్జనార్

చార్మినార్ వద్ద బీబీకా ఆలం కు స్వాగతం పలికి పూలు దట్టీలు సమర్పించిన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ10 రోజు ప్రధాన మొహర్రం బీబీకాఆలం ఊరేగింపుకు రెండు వేల మంది పోలీస్ సిబ్బందితో పాటు ఆర్‌ఏఎఫ్ రిజర్వ్ పోలీస్ బలగాలు సీసీటీవీలు డ్రోన్లతో నిఘాలో బీబీకా ఆలం ఊరేగింపుకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లతో ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు.చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ రాఘునాథ్ ట్రాఫిక్(డీసీపీ రాహుల్ హెగ్డే, మీర్‌చౌక్ ఏసీపీ శ్యామ్‌సుందర్, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.